Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(4), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# "తెలంగాణ మాండలిక మణిహారం"

-డా. అక్కెనపల్లి వెంకట్రాంరెడ్డి
వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం, హైదరాబాద్.

**ఉపోద్ఘాతం :**

**'సహితస్య హితం సాహిత్యం'.** అక్షరరూపం సంతరించుకున్న సాహిత్యం ఎంత ఉంటుందో అంతకు మించి జనబాహుళ్యంలో ప్రాచుర్యం పొందిన, ప్రచారంలో ఉన్న సాహిత్యం ఉంటుంది. మౌఖిక రూపంలోనే ఉన్న కారణం చేత ఈ సంపద కనుమరుగు అయిపోయే ప్రమాదం కూడా ఉంది. అందులోనూ, పదసాహిత్యం అనుకుంటే, పారమార్థిక చింతన నేపథ్యంగా కవితాత్మ వస్తువుగా వేదాంతధోరణి అంతస్సూత్రం కావడంతో ఈ సమస్య మరింత ఎక్కువ. వాస్తవిక 'చింతన' కొంత అధికంగా ఉన్న ప్రాంతం తెలంగాణ. ఇక్కడి పదసాహిత్యానికి వేల సంవత్సరాల చరిత్ర ఉంది. ఈ సాహిత్యంలో ఉన్న మూలసూత్రం వేదాంత దర్శనం-సాంఖ్య దర్శనం. ఈ రెండింటి ఐక్యతారాగాన్ని వివరించడమే ఈ వ్యాసం ఉద్దేశ్యం:-.

**కఠిన పదాలు** : పదం-తత్త్వం-సాంఖ్యం-అచలం-ఎఱుక-అస్తిత్వం-దాస సంప్రదాయం.

**ప్రస్తావన:** తెలంగాణ ప్రాంతం సాహిత్యానికి పుట్టినిల్లు. తెలుగు సాహిత్య ప్రక్రియలలో అనేకం ఇక్కడ జన్మించినవే. పద్యం, పాట, వచనం, పదం, సంకీర్తనం అనేకం అయితే ఇందులో పదం ప్రత్యేకం. తెలంగాణ పదసంకీర్తనలు అనే గ్రంథానికి 'ఇది తత్వకవులదారి' అనే పేరిట నందిని సిధారెడ్డి గారు రాసిన ముందుమాటలో "అనేకపాయలుగా సాగుతున్న సాహిత్యంలో మౌఖిక సంప్రదాయ స్వభావం కోల్పోకుండా రచింపబడి లిఖిత సాహిత్యంలో ప్రవేశం దొరకకుండా జనావళిని ప్రభావితం చేస్తున్న మరోపాయ పద సంకీర్తన కవిత్వం.

కర్తృత్వం ఉంటుంది గనుక జానపద సాహిత్యంలో పరిశీలన జరగదు. మౌఖిక లక్షణాలతో విస్తరిస్తున్నది గనుక లిఖిత సాహిత్యంలో పరిగణింపబడదు. ప్రధాన స్రవంతి సాహిత్య ప్రపంచానికి వెలుపల పుష్కలంగా వెలువడుతున్న విశేష ప్రక్రియ పద సాహిత్యం" (పుట. 18) అని వివరించారు. ఈ వ్యాసానికి వీరి అభిప్రాయం, వేదిక.

## పదం పుట్టుపూర్వోత్తరాలు:

తెలుగులో పద సాహిత్యాన్ని పండితులు పట్టించుకోలేదా, అనే సందేహానికి సమాధానం పాల్కురికి సోమనాథుని పద సాహిత్యానికి పట్టం కట్టిన ద్విపద పదజాలం ఇదే.

***"పదములు తుమ్మెద పదముల్ ప్రభాత / పదములు బర్వత పదములానంద***

***పదములు శంకర పదముల్ నివాళి / పదములు వాలేశు పదములు గొబ్బి***

***పదములు వెన్నెల పదములు సంజ / వర్ణన మరి గణవర్ణన పదము***

***బాడుచునాడుచు బరమహర్షమున / గూడి సద్భక్త సంకుల మేగుదేర...."***

వస్తువు, రూపం ఈ రెండింటిలో స్వతంత్రతను పాటించిన పాల్కురికి జన సామాన్యంలో ఉన్న పాత్రలతో, సంభాషణా శైలితో దేశీయమైన ఛందో వైవిధ్యంతో అందించిన బసవపురాణమే తొలి తెలుగు స్వతంత్ర కావ్యం అనుకుంటే, ఈ వివరణ పద సాహిత్యానికి సార్వభౌమత్వం ఇచ్చినట్లే అవుతుంది. ఇంత వివరణతో అక్షర రూపం పొందిన కారణంగా పాల్కురికి కి పూర్వమే పద సాహిత్యం ప్రజావళిలో విస్తృత ప్రచారంలో ఉండాలి.

పండితారాధ్య చరిత్రలో తృతీయ ప్రకరణమైన వాద ప్రకరణంలో వేదవాద, కర్మవాద, కాలవాద, వేదాంత మత, యోగవాద, చార్వాక వాదాలను నిరసించిన పాల్కురికి ఈ సాంఖ్యవాదాన్నీ విడిచిపెట్టలేదు.(పుట. 560) ఈ సాంఖ్యవాదాన్ని పూర్వపక్షం చేస్తూ ***"వికృతం జడమ సంవిత్ప్ర దాననుచు/ప్రకృతి వాదంబు లెంపక ప్రధానములు/ జగదాది రాజస సాత్వీక తామ/సగుణ సామ్యావస్థ సంవిత్స్వరోప"*** అని *సహేతుకవాదంచూపి,* శివుని ఉనికిని చాటి చెప్పాడు. సాంఖ్య దర్శన ప్రస్తావన ప్రస్తావన తొలిగా తెలుగు సాహిత్యంలో ఉన్న సందర్భం ఇదే కావాలి. వాదం సమర్థవంతంగా వినిపించాలంటే పదమే చక్కని ఆయుధం అన్న నిజం నాటి నుండి నేటి వరకు నిత్య నూతనంగా ఉన్న విషయం, ఇది సార్వకాలీన సత్యం.

పాడుకోవడానికి పదం రాయడానికి పద్యం అనే ధోరణి నాటి నుండి నేటి వరకు అనుభవైక విషయం. పద పద్య కవిత్వాలలో పదమే ముందు అన్న విషయం కూడా అందరూ అంగీకరించిన విషయం.

పండితారాధ్య చరిత్ర గ్రంథానికి పరిష్కర్త అయిన చిలుకూరి నారాయణరావు గారు తన ఉపోద్ఘాతంలో పలువురు ద్విపద కవులను పరిచయం చేస్తూ గోనబుద్ధరాజు, కాచ భూవిభుడు(విఠల భూవిభుడు) పిన యెల్లయ, పల్నాటి భారత కవులు, మడికి సింగన, పిడపర్తి బసవన, పిడపర్తి సోమన, (ఇతని తండ్రి రచన "దీక్షా బోధ") - ప్రభులింగలీల, వీరశైవ దీక్షా బోధ, రత్నాకర గోపాలకవి- సౌగంధికా హరణం, గౌరన నవనాథ చరిత్ర, భాస్కరా చార్యుడు- కన్యకా పరమేశ్వరి, భద్ర కవిలింగ భూవిభుడు-దేవాంగ పురాణం, సానంద చరిత్రం,... ఈ విధంగా ఎందరినో తన గ్రంథ పరిష్కరణలో పరిచయం చేసాడు. ఈ దేశీ మార్గంలో కవిత్వ రచన చేసిన సందర్భాలలో వీరి కావ్యాలలో కూడా పద సాహిత్య మూలాల ఉదాహరణలు లేకపోలేదు. ఈ కావ్యాలన్నీ ద్విపద ఫణితిలో శివభక్తి పారమ్యాన్ని బోధించేవి అయి ఉన్నాయి.

గౌరన నవనాథ చరిత్ర ప్రథమాశ్వాసంలో ఆధ్యాత్మ విద్యోపదేశం పేరిట ఉన్న భావనలు సాంఖ్యాన్నే బోధిస్తున్నాయి.

***"అలరు జీవుల బ్రహ్మకాదిని మొదట/గలిగిన నాలుగు కడపట రెండు/నేకమై యితరంబు నే మియు జెప్ప/రాక వెలుంగొందు క్రమమును జెప్పి/యోలి జతుర్ముఖ యోగములందు/నాలో నమతములు నభ్యాస విధులు/"*** (పుట. 22)

పూర్వ లాక్షణికులు కవిత్వాన్ని ఆశు, మధుర, చిత్ర, విస్తర కవితా పద్ధతులను గుర్తించి వివరించడంలో మధుర కవిత శాఖకు చెందినది పద కవిత్వం అనీ, ఈ ప్రక్రియ దేశీ కవితా రీతికి చెందినది అయినా, వస్తు-భావనా-రచనా పరంగా పద్య-పద కవిత్వాల్లో భేదం కనబడుతుంది అని ఆచార్య విరిజారాణి గారు తన 'కదంబం' సంపుటిలోని 'పద కవిత్వం' అనే వ్యాసంలో వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. (పుట.111)

అయితే ఈ 'పదం' సామాన్య జనులలోనికి వస్తు రూప సన్నిహితత్వం కారణంగా పాడుకొనే వీలు తోడవడంతో విశేషంగా విస్తరించిపోయింది. సాహిత్యం ప్రధానమైనప్పటికీ అంతకుమించి సంగీత సాహిత్యాల మేళవింపుతో రాగతాళ సమన్వితమై పండితపామర జనామోదమైన మధురకవితారీతికి పదం

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(4), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ప్రతీకగామారింది. పదానికి కృతి, కీర్తన, పాట పర్యాయపదాలుగా స్వీకరిస్తే అందులోని వస్తువును అనుసరించి సంకీర్తనమననే జన వ్యవహార శబ్దాన్ని కూడా అన్వయించుకోవచ్చు.

కర్తృత్వం ఉంటుంది కనుక జానపదసాహిత్యంలో చేరక, జనసామాన్యంలో విస్తరించినప్పటికీ మౌఖిక లక్షణాలతో ఉండి, అక్షరరూప లిఖితసాహిత్యంలో పరిగణింపబడక ప్రత్యేక అస్తిత్వంతో భిన్న ధోరణిలో ఉన్న సాహిత్య ప్రక్రియ, పదం.

**తెలంగాణ అస్తిత్వం పదం:**

తెలంగాణ అస్తిత్వ చైతన్యం వెలికి తీసిన అనేక సాహిత్యంశాలలో పద సంకీర్తన ఒకటి. ప్రతి ప్రాంతానికి ఒక నేపథ్యం, అస్తిత్వ గుణధర్మాలు ఉంటాయి. దాససంప్రదాయం అని ఒక ప్రత్యేక కవిత్వోద్యమంగా గుర్తించే అవకాశం ఉన్నంత సాహిత్య సంపదను తెలంగాణ కవులు సృష్టించి ఉన్నారు. డా. భాస్కరయోగి తన 'తెలంగాణ పద సంకీర్తనలు' అనే సంకలన గ్రంథంలో 330 మంది పదసంకీర్తనచార్యులను పరిచయం చేశాడు.

పదం, తత్వం, గేయం, సంకీర్తన, భజన, పాట ఇలాంటి పేర్లతో తెలంగాణమంతా వివిధ పద్ధతులలో విస్తరించిన, ముఖ్యంగా మౌఖిక మార్గంలో వ్యాపించిన ఈ దాస సాహిత్యం, ప్రక్రియ పేరిట చూస్తే అది పదసాహిత్యమే. వేదాంతం, వైరాగ్యం జీవన సారాంశంగా, సుఖదుఃఖాలను కలబోసుకున్న తాత్విక ధోరణులతో జీవనం కొనసాగించే తెలంగాణ వాసుల నిత్యజీవితాన్ని అనునిత్యం ప్రభావితం చేసిన ధర్మాలలో శైవం, వైష్ణవం ప్రధానం. వీటికి తోడుగా బౌద్ధ, జైన, ఇస్లాం, సూఫీ మతప్రచారాలు వీరిపైన చూపిన ప్రభావం కారణంగా, వెల్లువగా వెలువడిన పదసాహిత్యం, అటు పూర్తిగా భక్తి కవిత్వానికి చిక్కక, ఇటు మత ప్రబోధానికి పరిమితం కాక విశ్వమానవ చైతన్యశీలంతో అచలతత్వాన్ని ఆధారం చేసుకున్నది. రామడుగు శివరామదీక్షితులు రూపొందించిన 'అచలం', అచంచలమై జ్ఞానబోధ సంప్రదాయంగా మారిన నేపథ్యంలో ఈ పద సాహిత్యంలో ఉన్న సాంఖ్యతత్వాన్ని గుర్తించే యత్నం ఈ వ్యాసం లక్ష్యం.

ప్రతి ముగ్గురు తెలంగాణ వాసులలో ఏ ఇద్దరు మాట్లాడినా వారి మాటలలో మూడవ మాట ఏదో ఒక రూపంగా పారమార్థిక జ్ఞానం, తత్వచింతన, వేదాంత, మార్మిక ధోరణి కలగలుపుకుని, కులమత లింగవర్ణ విభేదాలు దాటి కొనసాగుతుంది. జీవితాలకు సంబంధించిన మర్మాన్ని బోధించే దర్శనాలలో సాంఖ్యం మూలాలను అందిపుచ్చుకున్నదే తెలంగాణ పదం.

**సాంఖ్యం అంటే:**

సంపూరక 'ఖ్యా' ధాతువు నుండి సాంఖ్య శబ్దం ఉత్పన్నమైంది. కపిలుని తర్వాత ఆసురి, పంచశిఖుడు అనేవారు ప్రసిద్ధ ఆచార్యులు.

***"అజామేకాం లోహితశుక్ల కృష్ణాం బహ్వీం: ప్రజాః సృజమానాం సరూపాః***

***అజోహ్యేకో జుషమానోనుశేతే జహాత్యేనాం భుక్త భోగాదుజోన్యః"***

- శ్వేతాశ్వతరోపనిషత్తు

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(4), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ప్రకృతి-సామ్యావస్థను విడిచి చేతనుడు అకర్త అభోక్త అయిన పురుషుని సన్నికర్ష వలన మహదాది సర్వ కార్య రూపంగా పరిణమించడం ఇందులోని విశేషం.

***మూల ప్రకృతి రవికృతిః మహ దాద్యాః***

***ప్రకృతి వికృత యస్సప్త షోడశ కస్తువికారో నప్రకృతి ర్న వికృతిః పురుషః.***

ప్రకృతి, తత్కార్యములు 24 జడములు. ఇందులో పురుషత్వ మొదటి చేతనము కనుక వెరసి 25 తత్త్వములను లెక్కించి చెప్పునది సాంఖ్యతత్వమని శ్రీ గాజులపల్లి హనుమచ్ఛాస్త్రి గారు తన షడ్దర్శనములనే వ్యాసము (పుట. 524) లో పేర్కొన్నారు. త్రిలింగ రజతోత్సవ సంపుటిలో పేర్కొన్నారు.

***"....ఇంక నీపైయి గరుణచే నెరుకపరుతు***

***సాంఖ్య యోగంబు విను మాప్రసంగమనఘ!"***

(శ్రీ సీతారామాంజనేయ సంవాదం ద్వితీయాశ్వాసం ప. 4)

అని ప్రారంభం చేసి శ్రీ పరశురామ పంతుల లింగమూర్తికవి, "సాంఖ్యా మనస్కంబులు పనిష దర్ధ ప్రతిపాదకంబులందు దొలుత సాంఖ్యంబు తేటపడ వివరించెద" నని వచనంతో కొనసాగించాడు. శ్రీరాముడు హనుమంతునకు చేసిన బోధగా ఈ కావ్య కథనం కొనసాగుతుంది. సృష్టికి పూర్వం పరబ్రహ్మమొక్కటే, అన్న మూల సూత్రాన్ని వివరించిన ఈ కావ్యం, ఆతర్యాత సాంఖ్య దర్శనాన్ని ఒక ఉపన్యాస రూపంలో విస్తరించిన మార్గాన్ని అనుసరించింది.

సాంఖ్యం భారతీయ షడ్దర్శన శాస్త్రాలలో ఒకటి. న్యాయ, వైశేషిక, సాంఖ్య, యోగ, మీమాంసా, వేదాంతములని ఇవి ఆరు. ఈ సాంఖ్య దర్శనాన్ని కపిల మహర్షి వ్యవస్థీకరించాడు. ఈ జగత్తులోని విచిత్ర, నానాత్వమంతా కూడా విరోధ ప్రవృత్తులు, గుణములు అంతర్గతంగా ఉన్న ఒకే భౌతిక తత్వం నుండి వచ్చిందనే వివరణ ఉపనిషత్తులలో వ్యక్తంగా ఉంది. కపిలుడు అందించిన గ్రంథం ***'సాంఖ్య ప్రవచన సూత్రం'*** కాగా మరొక గ్రంథం ఈశ్వర కృష్ణుడు (3వ శతాబ్ది) రచించిన 'సాంఖ్యకారిక'.

సాంఖ్యం అంటే సమ్యక్ ఖ్యాతి, సరైన జ్ఞానం. ప్రకృతి పురుషుల వివేకం. సంఖ్యకు ప్రాధాన్యత ఉన్నది కనుక ఇది సాంఖ్యం. దీంట్లో గుణముల, ప్రకృతి పరిణామముల లెక్క ఉన్నది. ఈ విశ్వాన్ని పురుషుడు (చైతన్యం) ప్రకృతి (మూల పదార్థం) అనే శాశ్వత సత్యాలుగా మొత్తం 25 తత్వాలుగా ఈ దర్శన శాస్త్రం విశ్లేషణ చేస్తుంది. ఇందులో ఈశ్వరుడికి స్థానం లేదు. ఈశ్వరుని ఉనికిని రుజువు చేయడం సాధ్యం కాని విషయం. ఈశ్వరుడు పరిణామం లేని స్వరూపం కనుక పరిణామాత్మకమైన సృష్టికి కారణమని చెప్పడం అసంబద్ధం.

ప్రకృతి, మహత్తు, అహంకారం, మనస్సు, పంచ జ్ఞానేంద్రియాలు, (కళ్ళు – చూపు / చెవులు – వినికిడి / ముక్కు వాసన / నాలుక – రుచి / చర్మం – స్పర్శ ఇవి విషయ గ్రాహకాలు), పంచ కర్మేంద్రియాలు, వాక్కు – నోరు, పాణి – చేతులు, పాదాలు-కాళ్ళు , పాయువు-మలద్వారం, ఉపస్థ-జననేంద్రియం ఇవి చర్మ అవయవాలు. పంచ తన్మాత్రలు, ధ్వని (శబ్దం), స్పర్శ (ఉనికి), రూప (దృష్టి ), రస (రుచి), గంధం (వాసన) ఇవి ఇంద్రియ గ్రహణాలు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(4), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

తన్మాత్ర అంటే సూక్ష్మ అంశం. ఇవే స్థూల పంచ భూతాలకు మూలం. మన భౌతిక శరీరంలోని ఇంద్రియ అనుభవాలకు ఆధారం. పంచ మహాభూతాలు భూమి (పృథివి), నీరు (జల), అగ్ని (తేజస్సు), గాలి (వాయువు), ఆకాశం (ఆకాశం), వీటి ద్వారా ప్రకృతి శరీరం నిర్మితమని ఉపనిషత్తులు, ఇతర ఆయుర్వేదాది శాస్త్రాలు వివరిస్తాయి. ఇవన్నీ కలిసి ద్వారా మొత్తం 25 గుణాల కారణంగా పరిణామం ఏర్పడుతుంది. వైవిధ్యం, ఘర్షణ రెండు ప్రకృతిలో ఉన్న అంతర్లీన లక్షణాలు. ఏ కార్యమైనా కారణం, ఫలితం రెండూ కలిసి ఉండడానికి మూలం ఉన్నది నశించదు, లేనిది ఉత్పన్నం కాదు. అంతా పరిణామమే ఈ సాంఖ్యానికి మరో నామం ప్రకృతి పరిణామ వాదం.

ఇది నాస్తిక వాదమని తరువాత ఆస్తిక వాదాలలో ఒకటిగా విలీనం చేయబడిందని కూడా కొందరి వాదన అని విజ్ఞాన సర్వస్వం వివరిస్తుంది. (దర్శనములు-మతములు-నాల్గవ సం. (పుట. 94) వీటిలో సాంఖ్య వైశేషిక పూర్వ మీమాంస దర్శనాలు ఈశ్వరుడిని అంగీకరించలేదు, ఐనా ఇది వేద ప్రామాణ్యాన్నిఅంగీకరించాయి కనుక ఇవి ఆస్తిక దర్శనాలు అన్నారు (షడ్దర్శనములు-సత్యనారాయణమూర్తి-వేదభారతి ప్రచురణ, 2015, పుట.11) న్యాయ, యోగ, ఉత్తర మీమాంస దర్శనాలు ఏ వివాదం లేని వేద దర్శనాలు నాస్తికో వేదనిందకః అని మనుస్మృతి. చార్వాక, బౌద్ధ, జైన దర్శనాలు పూర్తి నాస్తిక దర్శనాలు. సాంఖ్యులు పరిణామవాదులు. వీరు నాలుగు పదార్థాలను అంగీకరిస్తారు. అవి 1. కేవల కారణం 2. కేవల కార్యము 3. కార్య కారణ రూపము 4. కార్యము కారణము కానిది.

1. కేవల కారణం మూల ప్రకృతి

2. పంచభూతములు, పంచ కర్మేంద్రియాలు, (వాక్పాణి పాదపాయూపస్థలు), పంచజ్ఞానేంద్రియాలు (త్వక్చక్షు శ్రోత్ర జిహ్వ ఘ్రాణములు), మనస్సు కలిపి పదహారు అనేవి కేవల కార్యం.

3. కార్య కారణ రూపంగా ఏడింటిని సాంఖ్యం వివరిస్తుంది. శబ్ద, స్పర్శ రూప, రస, గంధాలనేపంచతన్మాత్రలతో బుద్ధి అహంకారాలు కలిపినవి ఇవి ఏడు.

4. కార్యకారణము కానిది పురుషుడు.

వెరసి ఇరవై ఐదు తత్వ్యములుగా సాంఖ్య మతమని శ్రీ పేరి లక్ష్మీ నారాయణ శాస్త్రి తన సాంఖ్య దర్శన సారం అనే వ్యాసంలో (పుట. 531) వావిళ్ళ త్రిలింగ రజతోత్సవ సంచికలో పేర్కొన్నారు. ప్రత్యక్ష అనుమానములతో శబ్దములనే సాంఖ్య ప్రమేయ సిద్ధి అవుతుంది. ఈ వ్యాసకర్త సాఖ్యతత్త్వ కౌముదిలోని నాల్గవ వేదిక “దృష్ట మనుమాన మాప్తవచనమ్” ద్వారా ఉదహరించాడు.

1. అసత్తు వలన సత్తు పుడుతుంది = వైదికేతరులు.

2. సత్తువలన అసత్తు పుడుతుంది = నైయ్యా యికులు

3. కార్యజాతము సత్తు యొక్క వివర్తనము-పరమార్థ సత్తుకాదు = వేదాంతులు.

4. సత్తు వలన సత్తు పుడుతుంది = సాంఖ్యులు

Cover Page
INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(4), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

**అసత్వాన్నాస్తి సంబంధః కారణం సత్యసంగిభిః**

**అసంబద్ధస్యచోత్పత్తి మిచ్ఛతోనవ్య వస్థితిః**

అనే ఈ శ్లోకం సాంఖ్య కారిక గ్రంథంలోనిది. ఈ గ్రంథాన్ని పరమార్థుడు అనే బౌద్ధ భిక్షువు చైనాకు తీసుకువెళ్లి అక్కడ (క్రీ.శ. 546) 6వ శతాబ్దిలో ఆ దేశ భాషలోనికి అనువదించినట్లు భారతీయ దర్శనం అనే గ్రంథం (పుట. 113) వివరిస్తుంది.

అసత్తు అంటే అనిత్యమైన దానికి ఉనికి లేదు. సత్తు అనేదానికి ఎప్పటికీ నాశనము లేదు. ఈ రెండింటి వాస్తవ రూపాలను తత్వజ్ఞాని అయిన వాడే తెలుసుకోగలుగుతాడు అని భగవద్గీతలోని సాంఖ్య యోగం వివరిస్తుంది. నాసతో విద్యతే భావో నా భావో విద్యతే సతః ఉభయోరపి దృష్టోంతస్త్వ నయో స్తత్వ దర్శిభిః (2-16)

**సాంఖ్యం యోగం రెండూ వేరు:**

ప్రారంభంలో సాంఖ్య యోగాలు వేరువేరు తత్త్వశాస్త్రాలుగా ఉండి తర్వాత ఒకే దర్శనం కింద సమ్మిళితమైనట్లుగా కూడా ఒక అభిప్రాయం ఉంది. ఈ అభిప్రాయాన్ని వేలూరి శివరామశాస్త్రి తన వ్యాసవాణి అనే గ్రంథంలో యోగదర్శనం (పుట. 870) లో "సాంఖ్యము గ్రహించిన 25 తత్వములతో యోగమింకొక తత్వమును గ్రహించెను... కావుననే దీనికి సాంఖ్య ప్రవచనమని పేరు. సాంఖ్యము విశ్లేషించి చెప్పిన తత్వములను సాక్షాత్కరించుకొనుటకు ఉపాయమైన ధ్యానమును యోగము చెప్పెను" అని చెప్పడం ఇక్కడ గ్రహించవలసిన అంశం. సాంఖ్యం తత్త్వ విచారం, యోగుల అభ్యాసం అనేవి రెండు మిళితమైన సిద్ధాంతాన్ని తదుపరి కాలంలో సాంఖ్యయోగమనే పేరిట పిలవడం సాధారణమైంది. సాంఖ్య లక్ష్యాన్ని సాధించడం కోసం, యోగం సాంఖ్యానికి ఒక సహాయకారిగా మారిందని అనొచ్చు.

పురుషుడు శుద్ధ చైతన్యుడు. అలలలో ఉన్న చంద్రుని కదలికలవలె, చిత్తం మనస్సు కలిసి పురుషుని సూక్ష్మ శరీర మవుతుంది. చిత్త వృత్తులలో (ప్రమాణం, విపర్యయం, వికల్పం, నిద్ర, స్మృతి) ప్రతిఫలించిన పురుషుడు జనన మరణాలు, వృద్ధి క్షయాలు తనవి అని భావించడంతో క్లేశాలు మొదలు అవుతాయి. అవిద్య, అస్మిత, రాగ ద్వేష అభినివేశాలు ఇవి. ఇక్కడ అజ్ఞానం నాలుగు రూపాల్లో వ్యక్తం అవుతుంది.

1. వస్తువులను, అనుభవాలను తనవిగా అనుకోవడం అస్మిత క్లేశం.
2. వస్తువులను, అనుభూతులను ప్రీతితో కాంక్షించడం రాగ క్లేశం.
3. కొన్నివస్తువులను కొందరు వ్యక్తులను, వైరంతో భావించడం ద్వేష క్లేశం.
4. ప్రగాఢమైన జీవన కాంక్ష అభినివేశ క్లేశం.

వీటివల్ల చేసే కర్మల ఫలాలే పుణ్యపాప విభజనకు నోచుకుంటాయి. ఇవే శుక్ల కృష్ణ కర్మలు. వ్యవసాయం చేస్తే క్రిమికీటకాదుల సంహారం ఉన్నా ఆహార లబ్ధి కూడా ఉంటుంది. ఇది మూడవది అయిన అశు క్ల కృష్ణ కర్మ అని ప్రసిద్ధి. వీటివల్ల పుణ్యపాపాలు ఏర్పడవు. ధ్యానం, త్యాగం మొదలైనవి ఈ కోవలోకి చేరతాయి. కర్మ చేయకుండా ఎవరూ లోకంలో మన లేరని భగవద్గీత బోధిస్తుంది. పద్దెనిమిది అధ్యాయాల గీతాశాస్త్రంలో

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(4), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

రెండవ యోగం సాంఖ్యం. పురుషతత్త్వం తప్ప మిగిలిన తత్వాలు అన్నీ పరిణామం చెందే నిత్యాలు. ప్రళయకాలంలో, పురుషుడిని మినహాయించి మిగతా ఇరవైమూడుప్రకృతిలో లీనం అవుతాయి. ప్రకృతి పురుష తత్వాలు రెండూ పరమ నిత్యమైనవి కాగా, మిగతావి ఆపేక్షిక నిత్యములు అని వేలూరి మాట.

**భగవద్గీత-సాంఖ్యయోగం :**

జన బాహుళ్యంలో విస్తృత వ్యాప్తిలో ఉన్న పలుశ్లోకాలు ఈ అధ్యాయంలోనివే. నిజానికి మొదటి అధ్యాయం. అర్జున విషాద యోగంలోని 47 శ్లోకాలు, సాంఖ్యంలోని మొదటి శ్లోకం అయిన తర్వాత శ్రీకృష్ణుని బోధ మొదలు. అంటే 48 శ్లోకాల తర్వాత "కుతస్త్వా కశ్మలమిదం" తో అన్నమాట. ఇది సాంఖ్యయోగం. "అశోచా నన్వ శోచస్త్వం" (2-11) తో జ్ఞానబోధ ప్రారంభమై, 'వాసాంసి జీర్ణాని యథావిహాయ', 'జాతస్యహీ పాత్రువో మృత్యుహు;', 'హతోవా ప్రాప్స్యసిస్వర్గం', 'కర్మణ్యే వాధికారస్తే', 'దుఃఖేష్వ నుద్విగ్న మనః, ధ్యాయతో విషయాన్ పుంసః', 'క్రోధాద్భవతి సమ్మోహః', 'యానిశాసర్వభూతానాం' అని కొనసాగుతూ 'ఏషా బ్రాహ్మీ స్థితిః పార్థా', అంటూ పూర్తి అవుతుంది.

ఇంతటి గంభీరమైన దర్శనాన్ని సులభంగా సామాన్యుడికి అందేలా సనాతన ధర్మం అందించిన మరో అద్భుతమైన ఆయుధం భగవద్గీత. భక్తి, జ్ఞాన, కర్మ మార్గాలను విశదంగా తెలియజేస్తూ, సాంఖ్యాన్ని, నిత్య జీవనానుభవ సారాంశంగా మార్చిన ఆయుధం ఇది. ఇందులోని రెండవ యోగమే సాంఖ్య యోగం. గీతలోని పద్దెనిమిది అధ్యాయలలోకెల్లా ఇది 72 శ్లోకాలతో అతి పెద్దది. అయితే భగవద్గీతలోని సాంఖ్య యోగం, కపిల సాంఖ్యం రెండూ "పూర్తిగా ఒకటికావు." అనే అభిప్రాయాన్ని 'తత్త్వవివేచని' పేరిట భగవద్గీతకు వ్యాఖ్యానం అందించిన జయదయాల్ గోయందక గారి అభిప్రాయం (భగవద్గీత-తత్త్వవివేచనా-నమ్రనివేదన - పు. 29).

1. ఈశ్వర స్వరూపం రెండింటిలో ఒకటి కాదు

2. కపిల మహర్షి సాంఖ్యంలోని ప్రకృతి త్రిగుణముల సామ్యావస్థ. గీతలోని ప్రకృతి త్రిగుణాలకు కారణం.

3. కపిల సాంఖ్యంలో ఈ ప్రకృతి అనాది, నిత్యం. భగవద్గీతలో కూడా ప్రకృతి అనాది, కానీ నిత్యం కాదు.

4. కపిలసాంఖ్యంలో 'పురుషులు' అనేకులు. గీతలో ఒక్కడే.

5. దుఃఖాలు పూర్తిగా అంతరించిపోవడం కపిల సాంఖ్యంలోముక్తి. గీతలో ఈ అంతరించిపోవడంతోపాటు పరమాత్మ ప్రాప్తి కూడా ఉంటుంది.

**ప్రకృతిం పురుషం చైవ విద్యనాదీ ఉభావపి**

**వికారాంశ్చ గుణాంశ్చైవ విద్ధి ప్రకృతి సంభవాన్ (13–9)**

ప్రకృతి-పురుషుడు, ఈ రెండు అనాదియైనవి. రాగద్వేషాది వికారాలు త్రిగుణాత్మక పదార్థాలు అన్నీ ప్రకృతి నుండే ఉత్పన్నమైనాయి. ఇది కపిల సాంఖ్య దర్శనం మూలసూత్రం. ఇదే ధర్మాన్ని కార్యకారణ కర్తృత్వ అనే రెండవ శ్లోకం అన్వయం చేస్తుంది. వెంటనే ఉన్న పురుష: ప్రకృతిస్థోహిభుంక్తే..." అనే శ్లోకం పురుషుడి కర్మను తెలుపుతుంది. ఒక విధంగా కపిల సాంఖ్యంలోని మొదటి మధ్య చివర ధర్మాలను ఈ మూడు శ్లోకాలు సంక్షిప్తంగా సూచన చేస్తాయి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(4), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

ఇంతటి గంభీరమైన సాంఖ్యానికి సామాన్య తత్త్వవేత్తకు లంకెవేసిన లక్షణం తెలంగాణ పద కవిత్వానిదే. పారమార్థిక కవిత్వమన్న పేరిట భగవంతుని తలచుకోవడం కోసం ఎన్నుకున్న నిర్గుణ మార్గం

**పదకవిత్వం - మధుర భక్తి కవిత్వం:**

తాత్త్విక చింతన అంతరార్థంగా, పారమార్థిక ప్రబోధం బాహ్య స్వరూపంగా, మధుర భక్తి రసప్లావిత శబ్దజాలం ఊతంగా తెలంగాణ పద కవిత్వం కదనుతొక్కింది. భగవంతుని ఉత్తమత్వాన్ని కీర్తించడం, తమ అల్పత్వాన్ని నిరసించుకోవడం ఇందులో విశేషం. పదం, సంకీర్తన రెండూ మధురభక్తిలోనివే. దేవతా గుణాలను గానం చేసేవే. అయితే సూక్ష్మ భేదం క్రమేణా ఏర్పడింది. ఈ మాటకు సమర్థనగా సుబ్బరామ దీక్షితులు “తొలిరోజుల్లో పదము సంకీర్తన ఒకే అర్థంలో ఉన్నాయి. అవి శృంగార సంకీర్తనలనీ, ఆధ్యాత్మ సంకీర్తనలనీ రెండు విధాలై, రానురాను క్షేత్రయ్య నాటికి శృంగార సంకీర్తనలకు పదాలని, త్యాగరాజు నాటికి ఆధ్యాత్మ సంకీర్తనలు, కీర్తనలు అనే వ్యవహారం రూఢమైంది”. అంటూ ‘సంకీర్తన నుండి తత్త్వం’ దాకా అనే తన వ్యాసంలో స్రవంతి మాసపత్రిక (జూలై-2004. పు. 43) లో ఉట్టంకించాడు. అన్నమాచార్యులు తన సంకీర్తనలన్నిటినీ పదములనే పేర్కొన్నాడు.

**లక్షణాలు:**

పద శబ్దానికి నిఘంటువు కీర్తన అనే అర్థం ఇస్తుంది. కానీ లోకవ్యవహారంలో అర్థం వేరుగా ఉంది. పద్యానికి కీర్తనకు మధ్య ఉండే దానిని పదము అంటారని యస్. గంగప్ప తెలుగులో పరిశోధన–పదసాహిత్యం అనే వ్యాసం (ఆం.ప్ర. సా.అ. 1983) లో వివరించినట్లు భాస్కరయోగి తన ‘సంకీర్తన సాహిత్యం ఒక పరిశీలన’ అనే గ్రంథంలో (పుట. 22) లో పేర్కొన్నారు. పద సాహిత్య నిర్మాతలు వాగ్గేయకారులు.

వాఙ్మాతు రుచ్యతే గేయం, ధాతురిత్య భిధీయతే

వాచం గేయంచ కురుతే య: సవాగ్గేయ కారకః

అని శార్ఙ్గదేవుడు తన సంగీత రత్నాకరంలో (3.1.4) పేర్కొన్నారు. "ధాతువు మాతువులతో కూడిన రచన చేయగల వాడు వాగ్గేయకారుడు. మాతువు-మాట, పదం (సాహిత్యం): ధాతువు=సప్త స్వరాలతో ఏర్పడే సంగీతం. ఈ రెండింటినీ సమపాళ్ళలో కూర్చగలిగిన వారే వాగ్గేయకారులు అనే వివరణను “కదంబం”లోని వారిజరాణి గారి ‘పదకవిత్వ’ వ్యాసంలో చూడవచ్చు.

పద కవిత్వానికి యతి, ప్రాస, మాత్రాగణాలతో పాటు, మార్గదేశి తాళములు, ముద్ర అనే అంగాలు ప్రధానంగా ఉంటాయి. 5 అవయవాలు ఉంటాయి. అవి.

1. ఉద్గ్రహము= పదకవితలోని ప్రారంభ భాగము. దీనిని ఉగము అని కూడా అంటారు

2. మేళాపము= ప్రారంభము అంత్య భాగమును అనుసంధానం చేసేది.

3. ధ్రువము=అంత్యభాగము

4. అంతరీమధ్య భాగము=చరణము

5. ఆభోగము=ముద్ర. ఇక్కడ వాగ్గేయకారుని నామాంకం ఉంటుంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(4), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

**పల్లవి రెండు విధాలు:** 1. పల్లవి (రెండు పాదాలు కలది) 2. శిఖాపదం (ఒకేపాదం కలది) అలాగే నిబంధపదము, ధాతు ప్రయోగ సంప్రదాయాన్ని అనుసరించి నాలుగు భేదాలు. చతుర్ధాతుక నిబంధ పదము, త్రిధాతుకము (మేళాపము లేని మిగతా అవయవాలు), ద్విధాతుకము (మేళాపము, అంతరమధ్య లేని మిగతా), ఏకధాతుక నిబంధపదము (అరుదు) అనేవి నాలుగు అయితే తెలంగాణా వాగ్గేయకారులు సంగీత లక్షణాశాస్త్ర నియమాలను పాటించి కొందరు, పాటించక అనేకులు అలవోకగా తమ మనోధర్మ నియమాలను పాటిస్తూ తమ సాంఖ్య జ్ఞానాన్ని పదాలలో వెలువరించారు.

**సాంఖ్య పద జ్ఞాన సమతారాగం:**

- పంచవింశతి తత్త్వములపై ఎంచి

  యిరువైయారింట నిలచియు ॥ రామభజనా శాయవే మనసా-కామితార్థము

  లొసగునే మనసా కామక్రోధలోభమోహము

  కడకు జిమ్మి కాంక్షతోడుత చూపులోనే చూపు నిలిపి

  వ్యాపకం పరం జ్యోతి గనుగొని ॥రామ॥

పాండురంగదాసు 1920 ప్రాంతానికి చెందినవాడై కురుమూర్తి పక్కన ఉన్న గూడూరు గ్రామ వాసిగా అందించిన సాంఖ్యతత్త్వ పరమార్థ పదం ఇది (ప్రా.వా.పు. 74)

- పెంటయ్య చేగుంట రాసిన పదంలో పూర్తి పద లక్షణాలు ఉన్నాయి.

  నీవూనేననే భేదమయా, నిజమూ దెలియకవాదమయా-నీవు

  నేను లేనిదయా ఏమెరుగని బట్టబయలయా

  తనకై తానె తోచెనయా సకలములేకనె పోయెనయా ॥నీ॥

  మూలము లేనిది ఎరుకనయా ఏకమై ఉన్నది సత్యమయా

  పుట్టుగిట్టుట లేనిదయా గుట్టు గురునిచే తెలియదయా ॥నీ॥

  వాసిగ అయ్యవారి పల్లెనయా గురు మలికి దేశికుడు తెలిపెనయా

  దీనుడు పెంటయ దాసుడయా మది ఏమారక మొరజేసినయా ॥నీ॥

"ద్రష్ట దృశ్యోపరక్తంచిత్తం సర్వార్థ మనే వాచస్పత్య సూత్రాన్ని (4-23) వివరిస్తూ వేలూరి, తన వ్యాసవాణి (పుట. 877) లో 'నేను' అను బోధ మరుక్షణంలో 'నన్నునేనెఱుగుదును' అను ప్రతిబోధమగును అంటారు. ఇక్కడ కర్తనే కర్మ అగుతున్నది. అసలీ నేనేమి? నేను నన్ను ఎఱుగుటేమి? ఈ పదంలో మొదటి వరుస పల్లవి, శిఖాపదం, మేళాపం, ధ్రువం అంతరీ మధ్య భాగాలతో పాటు ఆ భోగమనే పేరిట పెంటయ నామంతో సంకీర్తనా ముద్రగా కర్త నామం ఉంది.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(4), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

**సాంఖ్య పద జ్ఞాన సమతారాగం:-**

*పంచ వింశతి తత్త్వములపై ఎంచి*

*యిరు ంట నిలిచియు // రామభజనాశాయవే మనసా-కామితార్థము*

*లోసగునే మనసారా కామక్రోధలోభమోహము*

*కడకు జిమ్మి కాంక్ష తోడుత చూపులోనే చూపునిలిపి*

*వ్యాపకం పరంజ్యోతి కనుగొని //రామ//*

- పాండురంగదాసు 1920 ప్రాంతానికి చెందినవాడై కురుమూర్తి పక్కన ఉన్న గూడూరు వాసిగా అందించిన సాంఖ్య తత్త్వ పరమార్థ పదం ఇది. (పా.వా.పు.74) పెంటయ్యచేగుంట రాసిన పదములో పూర్తి పదలక్షణాలు ఉన్నాయి.

***నీవూనేననే భేదమయా, నిజమూ దెలియక వాదమయా-నీవు***

***నేను లేనిదయా ఏమెరుగని బట్ట బయలయా***

***తనకై తానె తోచెనయా సకలములేకనె పోయెనయా-//నీ//***

***మూలము లేనిది ఎరుకనయా ఏకమై ఉన్నది సత్యమయా-//నీ//***

***పుట్టుగిట్టుటలేనిదయా గుట్టు గురునిచే తెలియరయా -//నీ//***

***వాసిగ అయ్యవారిపల్లెనయా గురుమలికి దేశికుడు తెలిపెనయా***

***దీనుడు పెంటయ దాసుడయా మది ఏమారక మొర జేసెనయా-//నీ//***

'ద్రష్ట దృశ్యోప రక్తం చిత్తం సర్వార్థ' మనే వాచస్పత్య సూత్రాన్ని (4-23) వివరిస్తూ వేలూరి, తన వ్యాసవాణి (పుట. 877) లో 'నేను' అనుబోధ మరుక్షణంలో 'నన్ను నే నెఱుగుదును' అను ప్రతిబోధమగును అంటారు. ఇక్కడ కర్తనే కర్మ అవుతున్నది. అసలీ నేనేమి? నేనునన్ను ఎఱుగుటేమి? ఈ పదంలో మొదటి వరుస పల్లవి, శిఖాపదం, మేళాపం, ధ్రువం అంతరీ మధ్య భాగాలతో పాటు ఆ భోగమనే పేరిట ముద్రగా కర్తనామం ఉంది.

***నీదాసదాసుడు త్రిగుణరపాతుడు***

***అండాండములు మాయ పిండాండములు మాయ***

***బ్రహ్మాండములు మాయ బ్రహ్మమాయ...***

***ధ్యాసతో ఊశన్న దాసుభజించెను దోసిలొగ్గెను***

***గురుని ధ్యాసతో తల చేనూ...****(పా.వా.పు.8)*

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(4), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

త్రిగుణ సంబంధిత వివరణమే సాంఖ్యం.

- తెల్కపల్లి వీరశేఖరాచారి రాసిన ఒక పదంలో సాంఖ్య సంబంధ సప్త విషయవివరణ ఇందులో ఉంది. శబ్ద స్పర్శరూపరస గంధ తన్మాత్రలతో బుద్ధి అహంకారాలు కలిగిన పదింటిని సాంఖ్యులుతమ పరిణామవాదంలో అంగీకరించే నాలుగు పదార్థ సంబంధితాలలో మూడవది అయిన కార్యకారణ రూపంగా ఈ ఏడింటిని ఈ పదకర్త గుర్తించిన భావన పరితకు కలుగుతుంది. దాగుడుమూతలాటలో ఉన్న తత్త్వం ఇది.

***దాగిళ్ళు మూగిళ్లు మూస్తరమ్మన్న డే గురుడు***

***దొంగవస్తే దొరికించుకొమ్మన్న డే గురుడు***

***దాగిళ్లో మూగిళ్లో దండవారి కోవెల్లో గురుడు***

***పిల్లివస్తే ఎలుక భద్రమని తెలుపుతున్నా డమ్మ గురుడు //దా//***

***అండపిండ బ్రహ్మాండములో పలకను***

***రెప్పచెదరకుండ కని పెట్టి పట్టుకునేదాక***

***మూడవ వానిని ముట్టుకుని నాల్గవవానిని అదుముకుని***

***అయిదవ వానిని అంటుకుని ఆరవవానిని ఆదరించి***

***ఏడవవానిని పట్టుమనే*** (పు.123) ***//దా//***

- రాకమచర్ల వెంకటదాసు, వేపూరు హనుమద్దాసు, మన్నెంకొండ హనుమద్దాసు, పల్లా నారాయణాధ్వరి, వట్టెం లక్ష్మణ దాసు, ఉప్పరిపల్లి కృష్ణదాసు, ఖ్వాజా అహమదొద్దీన్, పసుల కొండారెడ్డి, తిమ్మసానిపల్లి రంగదాసు, నారద గిరి నారాయణదాసు, నర్లా వెంకటరమణ శాస్త్రి ఈ వ్యాసకర్త వీరి కుమారుడు.
- సదానంద మంతెన నరసింహాచార్యులు, కొండపల్లి అండాలమ్మ, ఇలా లెక్కకు మిక్కిలిగా సేకరించిన మేరకు మూడువందలకుపైగా ఉన్న తత్త్వ కవులు ఈ తెలంగాణ పద సాహిత్య నిర్మాతలు.
- శ్రీ కరానంద పిన్నంశెట్టి చెన్నయ్య రాసిన ఈ తత్వ పదంలో శబ్దమాధుర్యంలో శృంగార రసం కనిపిస్తూ అంతర్గర్భితంగా వేదాంత బోధ ఉండడం ఒక చమత్కారం.

***"యెక్కరాణిమేడమీదర చిన్నవోడ చక్కనిదొకపిల్లఉందిర చిన్నవోడ***

***చుక్కలాంటి చిన్నదాన్ని చూచుటకై వెళ్ళినోళ్లు***

***దిక్కుతోచక వారు మరి ఎక్కడా లేకుండా బోయిరి //యెక్క//***

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(4), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

*ముగ్గురుమూర్తులకధేరా చిన్నవోడ మూలవిరాట్టయ్యిందిర చిన్నవోడ*

*యెగ్గులేక తిరుగుచు ఎపుడు యేడుగురి మగవాండ్ల గూడి*

*ఆరుగురి కొండెకాండ్ర నంటుకుని విడువకుండూనూ //యెక్క//*

*తొమ్మిది కిటికీలలోపల చిన్నవోడ తోయజాక్షి నాట్యమాడురా చిన్నవోడ*

*అమ్మలాగన్నట్టి అమ్మ అయిదుగురిస్నే హితులతో*

*సమ్మతముగా తిరుగుదానిసాటి ఎవరు ఈ లోకమందు" //యెక్క//*

(తెలంగాణ పదసంకీర్తనలు, తె.సా.అ.ప్రచురణ పు.215)

- పదరా పోదాం పరమ గురుని పాద సన్నిధికి అనే పదంలో శ్రీ వోల్వోజు సదానందచారి (జయశంకర) భూపాలపల్లి వాస్తవ్యులు. ఇలా షోడశ శబ్ద ధ్వనిలో సాంఖ్యతత్త్వం ప్రతిపాదనను స్ఫురణకు తెస్తాడు.

*గురుడు అనగా నరుడుగాడు పురాణహరుడురోరీ*

*మనల కడతేర్చురీ ద్వాదశిభావం షోడశి తెలిపి*

*దరి జేర్చురోరీ పంచాదశిని దెల్పురోరి*

*మానవజన్మ మర్మము దెలుపు*

*మరపు తెరపుల ఎరుకను నరకు*

*బట్టబయలు భావం గట్టిగామనకు దెలుపురోరి.....*

(తెలంగాణ పద సంకీర్తనలు పుట. 214)

- "ముద్దు శ్రీరాముల యొద్ద వసించేటి బుద్ధినివ్వవే మనసా నీకింత దుర్బుద్ధి యేలనే మనసా" అనే పదాన్ని గూర్చిన నర్లా వెంకటరమణ శాస్త్రి సాంఖ్యాన్ని మరింత చిక్కనైన శబ్దజాలంతో అక్షరాకృతిని కల్పించడం ఒక విశేషం.


*ఈషణత్రయముల బాసి ఆశనుగోసి వాసుదేవునిజేరుమా*

*కర్మ సన్యాసముమది నిల్పుమా*

*మోసపడకు ఈ వికారములు సంతోషములనొసగి*

*పాశబద్ధునిచేసి వారాసిలో బడద్రోసి మురియును ప్రకృతి*

*పాంచ భౌతిక దేహమమర గల్గియు*


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(4), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in


***వెంకటాఖ్యయై యొప్పి***

***పురుషాకృతితో భువియందు యొప్పియూ***

***పంచవింశతి తత్వములచె***

***పంచ పంచాననుడవై పలు వంచనల పాల్గాక శ్రీహరి***

***పంచ చేరిన గాంచెదవు దివి... //ముద్దు శ్రీరాము...//***

(గోవిందగానామృతకల్పవల్లి-2, తేజశ్రీ ప్రచురణ, 2004 పుట. 23)

- ***అండ పిండ బ్రహ్మాండము నంతట నిండియున్న దే మనసా!***

***దండిగా హరిహర బ్రహ్మాదులకును దాతల తాతనె ఓ మనసా!***

***పంచవింశతి తత్త్వములకును మించి ఉన్న దే ఓ మనసా!***

***పంచ పంచక పంచమూర్తులకు ప్రభువై ఉన్న డే ఓ మనసా!***

-గౌనోల్ల రాంరెడ్డి కీర్తనకర్త (పా.జి.సం.సా.పుట.127)

- నల్గొండ జిల్లా చింతపల్లికి చెందిన తొలిదళిత సంకీర్తనాచార్యుడు దున్న ఇద్దాసు ఇచ్చిన ఈ పదం వినడానికి ప్రకృతి కీర్తనగా అనిపించినా చింతతోటలు-వింతలు అనే భావం వచ్చినట్లు ఉన్నా ఈ తత్వం పూర్ణసంఖ్య జ్ఞానాన్నే అంతరార్థంగా వివరిస్తుంది.

***యెంత సంతోషకరమోయమ్మ ఈ తోటలోపలి***

***వింతలెవరికి తెలియవు సుమ్మా చింతల తోటల***

***వింతలు తెలియవు మంత్రి సుమంత్రులు భటులు వున్న రట //యెం//***

***ఆరు పూవులది తోటోయమ్మ ఈతోటలోపల పద***

***హారు లొటిపిట్టలు గలవే సుమ్మా కరణాలు నల్గురు***

***కాపులార్గురు ఘనముగా కావలి యిద్దరు //యెం//***

సాంఖ్యులు అంగీకరించిన నాలుగు పదార్థములలో 1. కేవలకార్యం-మూలప్రకృతి 2. కేవలంకార్యం-ఇవి పదహారు. పంచభూతాలు, వాక్పాణిపాయూపస్థలు, త్వక్చక్షుశ్శ్రోత్ర జిహ్వఘ్రణములనే పదిహేనుకు మనస్సు కలిపి పదహారు. 3. కార్యకారణరూపము 4. కార్యము కారణముకానిది - కావాలి ఇద్దరు అనగా ప్రకృతి పురుషులు. ఎంత గంభీరమైన గుహ్యమైన సాంఖ్య దర్శనానంతరార్థాన్ని ద్రాక్షపాకంలోలాగా చిన్నచిన్న పదాలలో రమ్యంగా మనకు అందించిన దున్న ఇద్దాసు ధన్యజీవి కదా.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(4), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

**ఉపసంహారం:**

ప్రకృతి త్రిగుణాత్మకం. సాంఖ్యం ప్రకారం ప్రకృతిలోని ప్రతిగుణం ద్రవ్యాంశమే, కాబట్టి గుణాలు ప్రకృతి. గుణంచేత కనిపించే ప్రతి వస్తువులో అనుగుణమైన సూక్ష్మాంశాలు అనేకం. ఈ సూక్ష్మాంశాలు అనుక్షణం పరివర్తన చెందుతుంటాయి. ప్రాయికంగా ఇవి మూడు వర్గాలు.

1. సత్యము - బుద్ధి ద్రవ్యం - లక్షణం జ్ఞానం - స్వభావం నిర్మలం - వర్ణం తెలుపు.

2. రజస్సు - శక్తి ద్రవ్యం - లక్షణం ప్రవృత్తి - స్వభావం చలనం - వర్ణం ఎరుపు.

3. తమస్సు - క్రియాద్రవ్యం - లక్షణం జడత్వం - స్వభావం అహం - వర్ణం నలుపు.

ఈ త్రిగుణాలు మిశ్రమంగా రూపొందక ప్రతిగుణం మారుతూనే ఉంటుంది. ఉత్తమ జీవలక్షణమిది. మూల లక్షణంకూడా. ఇలా ఉండక క్రమంగా ఈ సూక్ష్మ ద్రవ్యరూప గుణాలు మిశ్రమం కావడంవల్ల విరూపపరిణామంతో వేరువేరు వస్తువులు ఏర్పడతాయి. సమయం, సందర్బం, గుణప్రసక్తి కారణంగా మనో బుద్ధ్యహంకరాలు చిత్తాన్ని ప్రభావితం చేస్తాయి. త్రిగుణాలమధ్య వైరుధ్యం ఉన్నా, సరూప పరిణామంలో సామ్యావస్థ భంగమైనప్పుడు రజోగుణం కనిపిస్తుంది. విశ్వంలోని శక్తికి మూలకారణం ప్రకృతి.

ప్రకృతిలో మొదటి పరిణామం సత్వాధిక్యతవల్ల వచ్చే మహత్మ ఈ దశలో ధర్మ జ్ఞాన వైరాగ్య లక్షణాలు గోచరిస్తాయి. ఇక రెండో పరిణామం అహంకారం, 'నేను' నాది అనే అభిమానాలు పుట్టేది ఇక్కడే. ఈ అహంకారాలు మూడు. తత్వ ప్రధాన అహంకారం పేరే వైకారికం, రజోప్రధానమైన తైజసం తమోప్రధానమైనది భూతాది.

వైకారికంనుండి ఏకాదశ ఇంద్రియాలు, భూతాదినుండి పంచతన్మాత్రలు ఉద్భవిస్తాయి. తైజసం వీటన్నింటికీ శక్తినిస్తుంది. భగవంతుడు ఉన్నాడు అని వేదం పేర్కొంటుంది. దైవం అనే భావన నిజం అని నమ్మే సిద్ధాంతం భారతీయ దర్శనాలకు మూలం.

పద సాహిత్య సృష్టికర్తలు కేవలం భక్తి భావంతో మాత్రమేకాక సామాజిక, సాంస్కృతిక ఆధ్యాత్మిక ప్రయోజనాలను సాధించే విధంగా తమరచనలు అందించారు. సాంఖ్యంతోపాటు ఇతర దర్శన సారాంశాలను సైతం అందిపుచ్చుకుని వీరిరచనలు తెలంగాణ కవితాత్మను అగ్రపీఠంపై కూర్చుండ చేస్తున్నాయి. వేదాంతంతో తర్కబుద్ధిని మిళితంచేసి భక్తినిష్ఠతో ఉన్న ఈ సారసత్వం చూపే ప్రభావం నిరుపమానం, దర్శనాలు అనేకం వైది,క లోకాయత, తీర్థంకర, జైన, బౌద్ధ దర్శనాలతోపాటు షడ్దర్శనాలైన న్యాయ, వైశేషిక, సాంఖ్య, యోగ, మీమాంస, వేదాంతాదుల సారాన్ని సైతం స్వీకరించినవారు తెలంగాణ పదసాహిత్య సృష్టికర్తలు అనడంలో అతిశయోక్తి లేదు. పరిశీలిస్తే వీరి రచనలలో సమస్త దర్శనాల సారాంశం గోచరిస్తుంది. అంతేకాక వేదాంత ప్రస్థానాలైన అద్వైత, విశిష్టాద్వైత, ద్వైత, ఇతర వేదాంత రాద్ధాంతాలన్నీ దృశ్య మానమవుతాయి.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(4), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

**ఫలితాలు:**

తెలంగాణ పదసాహిత్య కర్తలు పూర్ణ వేదాంత ప్రజ్ఞ కలవారు.

- సహజ జ్ఞానంతో అతిక్లిష్టమైన సాంఖ్య దర్శన సారాంశాన్ని పంచవింశతి అనేపదం ద్వారా కూడా సూచించే నేర్పరులు.
- సాంఖ్యులు అంగీకరించిన నాలుగుపదార్థాలలో ఇరవైఐదు తత్వాల సారాంశం క్లుప్తంగా ఇమిడి ఉంది.
- నిరీశ్వరవాదం నుండి ఈశ్వరవాదంవైపు మారడం సాంఖ్యంలో రెండవమెట్టు.
- నేటికాలపు అత్యాధునిక జీవనవిధానంలో జీవించే నాస్తికవాదులు భారతీయ దర్శన శాస్త్రాలను అధ్యయనం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
- సాంఖ్యదర్శనాధ్యయనం ఒక విజ్ఞానశాఖను మధించిన ఫలితం ఇవ్వడంతోపాటు కొత్త ఊహలకు దారివేసే వైజ్ఞానిక మనస్తత్వం కలిగిస్తుంది.
- అనేక తెలుగు సాహిత్య ప్రక్రియలలో పదసాహిత్యం ప్రత్యేకతవేరు. దైవం ఉనికిని ప్రశ్నించి, తద్వారా మనలో పేరుకుపోయిన అహంకారాదుల దూరం చేసే ప్రక్రియఇది.
- పదసాహిత్యంలో సాంఖ్య దర్శనమూలాలను దర్శించడం ద్వారా తర్కశక్తి పెరుగుతుంది.
- ప్రకృతి – పర్యావరణం, జీవుడు - ఈశ్వరుడు మొదలైన పదాల మూలాలపైన మక్కువ పెరుగుతుంది.
- మోక్షసాధనకు నైతిక జీవనం అత్యంతావశ్యకమని సాంఖ్యం అంగీకరించిన సత్యం, నిత్యుడైన ఈశ్వరుడునుండి అనిత్యమైనలోకం ఎలా ప్రాదుర్భావమవుతుంది అనే ప్రశ్నతో మనలో సాంఖ్యం 'తెలియనిది తెలుసుకోవడం ఎలా?' అనే జిజ్ఞాసను రేకెత్తిస్తుంది.
- సత్వరజస్తమోగుణాలలో సత్త్వమే అనుసరణీయమని తెలంగాణ పదసాహిత్య కర్తలు తేట తెల్లం చేశారు.
- ముక్తి లభించడానికి జ్ఞానం అవసరం అని చిన్నచిన్న పదాలతో ఈ వాగ్గేయకారుల రచనా సారాంశం.
- నేటికాలంలో కృత్రిమ మేధ కారణంగా, వస్తు వినియోగజ్ఞానం అధికమై వాస్తుగతజ్ఞానం శూన్యం కావడంతో యువతరం చిన్న వయసులోనే అయోమయంలో పడిపోతుంది. ఈస్థితిలో వారికి సులభసాధనం తెలంగాణ పదం.
- జ్ఞానం వచ్చేముందు ఆయాసం కలుగుతుంది. అలసత్వంతో మనం నిర్లక్ష్యం చేస్తే అహంపెరిగి అనారోగ్యం దరిచేరుతుంది. అంతిమ ఫలితం గురించిన ఆలోచన పెంచేదే తెలంగాణా పదసాహిత్యం అనే విశ్వాసంతో, అత్యంత శ్రద్ధతో అధ్యయనం చేస్తే కలిగే ప్రయోజనం, ఆనందం.
- ఈ తరానికి అత్యంతావశ్యకం తెలంగాణా పదసాహిత్యాధ్యయనం.
- పాఠ్యాంశాలలో జతపరచడంద్వారా భావితరాల వారికి సమ్యక్ జ్ఞానమంటేనే సాంఖ్యం. సాంఖ్యం అంతస్సూత్రంగా ఉన్న సాహిత్యం తెలంగాణ పదసాహిత్యం.
- ఇది జ్ఞానయోగంతో సమానమైన సాంఖ్యం. సులభంగా తమపదాలలో వివరించిన తెలంగాణ పదసాహిత్య నిర్మాతలు నిజమైన జ్ఞానులు.

"జ్ఞానయోగేన సంఖ్యానాం కర్మయోగేన యోగినాం", (భగవద్గీత 3-3) సాంఖ్యులకు జ్ఞానయోగంద్వారా, యోగులకు కర్మయోగం ద్వారా మోక్షం లభిస్తుంది. ఇవి రెండు వేరు మార్గాలైనప్పటికీ ఒకే గమ్యానికి అంటే

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
PEER REVIEWED AND REFEREED INTERNATIONAL JOURNAL
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:2(4), February 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

మోక్షానికి చేరుస్తాయి అని గుర్తించి తమ కీర్తనలలో పొందుపరచిన తెలంగాణ పదసాహిత్య నిర్మాతలు ధన్య జీవులు.

**ఉపయుక్త గ్రంథ సూచి:**


1. భాస్కరయోగి. పి.(సం), తెలంగాణ పదసంకీర్తనలు, తెలంగాణ సాహిత్య అకాడమి, హైదరాబాద్, 2019.
2. భాస్కరయోగి. పి. పాలమూరుజిల్లా సంకీర్తన సాహిత్యం ఒక పరిశీలన, తుర్లపాటి ఫౌండేషన్ ప్రచురణలు, 2011.
3. గౌరన, నవనాథ చరిత్ర(ద్వి),ఆం.సా.అ., 1984.
4. జయదయాల్ గోయందకా, భగవద్గీతాతత్త్వ వివేచని వ్యాఖ్య, గీతాప్రెస్, 2005.
5. కమలాకరశర్మ సాగి(సం), కదంబం, తెలుగు సాహిత్య ప్రక్రియలు-రూపాలు, మూసి,
6. లలిత కుమారి. డి, ఆధునికాంధ్ర కవితాతత్త్వము, స్వీయ ప్రచురణ, వైజాగ్, ఆంధ్రాయూనివర్సిటీ సిద్ధాంతవ్యాసం, 1980.
7. పాల్కురికి సోమనాథకవి, పండితారాధ్యచరిత్ర, పరిష్కర్త చిలుకూరి నారాయణరావు, ఆంధ్ర గ్రంథమాల-30, 1939. (డిజిటల్ లైబ్రరీ కాపీ)
8. సచ్చిదానందమూర్తికొత్త(సం), విజ్ఞానసర్వస్వం, దర్శనములు-మతములు, తెలుగు విశ్వవిద్యాలయ ప్రచురణ, 1989.
9. సరస్వతి చెన్నకేశవన్(సం), భారతీయదర్శనం, తెలుగు అకాడమి ప్రచురణ, 1991.
10. శార్ఙ్గదేవుడు, సంగీత రత్నాకరం, పొట్టి శ్రీరాములు తెలుగువిశ్వవిద్యాలయం, 2009.
11. శివరామశాస్త్రి, వేలూరి, వ్యాసవాణి, ఆం.సా.అ. ప్రచురణ, 1984.
12. వెంకటరమణశాస్త్రి నార్లా, గోవిందగానామృతకల్పవల్లి, తేజశ్రీ ప్రచురణలు, హైదరాబాద్, 2004.
13. వెంకటేశ్వరశాస్త్రి వావిళ్ళ(సం), త్రిలింగ రజతోత్సవసంచిక, వావిళ్ళ ప్ర. 1941.